నీచ రాజకీయాలకు వైఎస్సార్ సీపీతో ప్రక్షాళన

- అట్టహాసంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు
- వాడవాడలా పార్టీ జెండాల ఆవిష్కరణ



గన్నవరంలో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న పార్టీ నాయకులు



కంకిపాడులో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ శ్రేణులు

గన్నవరం: రాష్ట్రంలో నీచ రాజకీయాలకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే ప్రక్షాళన జరిగిందని పార్టీ నేతలు తెలిపారు. గన్నవరం, పెనమలూరు నియోజకవర్గాల వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలను పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించి, కేక్‌లు కట్ చేసి వేడుకలు జరిపారు. వైఎస్సార్ సీపీ గన్నవరం నియోజకవర్గ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ సీపీ జెండాను పార్టీ మండల అధ్యక్షుడు నీలం ప్రవీణ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్‌ను పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య కట్ చేశారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్‌రాణి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కొల్లి రాజశేఖర్, బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జలసూత్రం రామ్మోహన్‌రావు నివాళులర్పించారు. ప్రభుత్వ ఆస్పత్రి కమిటీ చైర్మన్ మన్నె సుందరరావు, ఎంపీటీసీ సభ్యులు గూటాల భాగ్యరాజు, షేక్ మున్నీసా, నాయకులు మెండెం రాంబాబు, తిరివీధి రంగారావు, సూరెడ్డి మణిమ్మ, కుర్రాటి అరుణకుమారి పాల్గొన్నారు. మర్లపాలెం గ్రామంలో పార్టీ ఆవిర్భావ వేడుకలను జరిపారు. తొలుత వందలాది మంది యువతతో గన్నవరం నుంచి మర్లపాలెం శివారు జగనన్న కాలనీ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ జెండాను ఎంపీపీ అనగాని రవి ఎగురవేశారు. మండల పార్టీ అధ్యక్షుడు నీలం ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు సర్నాల ఆంజనేయులు, చెరుకూరి లాల్‌ఫణి, కొలుసు సాంబశివరావు, సర్నాల శివశంకర్, శివసాయి, వడ్డే శివకుమార్, కందుకూరి సాంబయ్య పాల్గొన్నారు.

కంకిపాడు: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు కంకిపాడు పట్టణంలో అట్టహాసంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. మహానేత వైఎస్సార్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు బాకీ బాబు మాట్లాడుతూ.. 2019 నుంచి రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతుందన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి, సంక్షేమం కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ విజయానికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ మాదు వసంతరావు, జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి, సర్పంచ్‌లు బాకీ రమణ, బాయిరెడ్డి నాగరాజు, బొమ్మారెడ్డి శివనాగిరెడ్డి, సీహెచ్‌సీ చైర్మన్ మేదంద్రావు కుటుంబరావు, అగ్రి బోర్డు మాజీ చైర్మన్ నత్తా వెంకటేశ్వరరావు, నాయకులు తంబాబత్తుల ఓంకారం, కొల్లి సుబ్బారెడ్డి, బిహెచ్ నాగిరెడ్డి, కలపాల సురేష్, చిట్టూరి కోటయ్యబాబు, కంకిపాటి రమేష్, కొండవీటి సుబ్బారావు, యార్లగడ్డ సుందరయ్య, మల్లు, లంక వెంకయ్య పాల్గొన్నారు.

రామవరప్పాడు: ఎనికేపాడులో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కార్పొరేషన్ చైర్మన్ మాదు శివరామకృష్ణ ఇంటి ప్రాంగణంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. గౌడ కార్పొరేషన్ చైర్మన్ మాదు శివరామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్.వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సువర్ణరాజు, కోనేరు సుబ్బారావు, సర్పంచ్‌లు వరి శ్రీదేవి, శీలం రంగారావు, ఎనికేపాడు కన్వీనర్ మాదు సుబ్బారావు, ఎంపీటీసీ దూరురత్నం, వార్డు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.



ఎనికేపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాదు శివరామకృష్ణ, కోట్లు తదితరులు

విజయవాడరూరల్: నున్న గ్రామ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో చెరువు సెంటర్‌లో వేడుకలు జరిగాయి. గ్రామ సర్పంచ్ కాటూరి సరళ, మండల ఎస్సీ, ముస్లిం సెల్‌ల అధ్యక్షులు తగరం రవీంద్ర, షేక్ హుస్సేన్‌లతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం గ్రామ పార్టీ కన్వీనర్ పోలారెడ్డి చంద్రారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ పని చేయాలని సూచించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పోలారెడ్డి ప్రసాద్‌రెడ్డి, ప్రత్తిపాటి రవీంద్ర, ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు గుడ్డేటి రాజేష్, ఆదర్శ రైతు పోలారెడ్డి రమేష్‌రెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు పెత్తందారి సుబ్బారెడ్డి, సొసైటీ డైరెక్టర్ భీమవరపు ముత్తారెడ్డి, నాయకులు బొంతు సాంబిరెడ్డి, కోటేశ్వరరావు, శ్రీనివాసరెడ్డి, కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. పాతపాడు గ్రామంలో కలపాల అబ్రహాం ఆధ్వర్యంలో గ్రామ పార్టీ కన్వీనర్ మందా శివరాజ్ అధ్యక్షతన వేడుకలు జరిగాయి. కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తొలుత పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పి.నైనవరం గ్రామంలో గ్రామ పార్టీ కన్వీనర్ దావు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.



నున్నలో పార్టీ నాయకుల ఆధ్వర్యంలో..

పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ బట్టా చినబ్బాయి, మాజీ సర్పంచ్ దావు కోటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అంబాపురం గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన పిమ్మట కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గ్రామ పార్టీ కన్వీనర్ నల్లమోతు చంద్రశేఖర్, కో కన్వీనర్ తోడేటి బెంజిమెన్ ఆధ్వర్యంలో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కన్వీనర్ తోడేటి కిరణ్, సాంగా దయాకర్, దేవరపల్లి రాజా, కూచిపూడి ఉదయ్, సాంగా నాని, ఐల శివ, కొమ్ము పండు, కలపాల సురేష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్: బాపులపాడు మండలం వీరవల్లిలో వేడుకలు నిర్వహించారు. తొలుత గ్రామంలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేశారు. కార్యకర్తలు పరస్పరం స్వీట్లు పంచుకున్నారు. పెద్ద ఎత్తున టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. పార్టీ కన్వీనర్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గూడవల్లి సుధాకర్, పార్టీ జిల్లా మాజీ కార్యదర్శి కోడెబోయిన బాబి, పీఏసీఎస్ చైర్‌పర్సన్ అల్లాడి థెరిస్సా, ఎంపీటీసీ సభ్యురాలు దూసరి నిర్మల, పార్టీ నాయకులు ఆత్మూరి బాలాజీ, మోర్ల ఆంజనేయులు, గండి చిన్నారావు పాల్గొన్నారు.



పొట్టిపాడులో ఎంపీపీ సరోజిని ఆధ్వర్యంలో..

గన్నవరంరూరల్: వీరపనేనిగూడెం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం సెంటర్‌లో వేడుకలు నిర్వహించారు. సర్పంచ్ ఆరేపల్లి జేజమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు నందిపాటి పద్మావతి, సహకార బ్యాంకు చైర్ పర్సన్ బొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, లోకేష్‌రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు.

ఉంగుటూరు: పొట్టిపాడులో ఎంపీపీ వడ్లమూడి సరోజిని పాల్గొని మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, బూత్ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఉయ్యూరులో..

ఉయ్యూరు: స్థానిక బస్టాండ్ సెంటర్‌లోని మహానేత డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ అబు కలాం, సీడీసీ చైర్మన్ రాజులపాటి రామచంద్రరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ సోలే సురేష్‌బాబు, కౌన్సిలర్లు ఎండీ బేగ్, రాజులపాటి చిన్ని, కో ఆప్షన్ సభ్యుడు ఖలీల్, పీఏసీఎస్ చైర్మన్ జంపాన స్వామి, నాయకులు వెంట్రప్రగడ బాబ్జీ, అబ్దుల్ సద్దాం, సలీం బేగ్, ఊర కిషోర్, దాసు శ్రీనివాసరావు, గడ్డం చైతన్య, బ్రహ్మం, ఊర నాగిన్ పాల్గొన్నారు. ముదునూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దాసే రవి, వైస్ ఎంపీపీ గంజి స్వర్ణకుమారి పాల్గొని మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. పెద ఓగిరాల, కలవపాముల, బొళ్లపాడు, ఆకునూరు గ్రామాల్లో వేడుకలు జరిగాయి.



ఉయ్యూరులో కేక్ కట్ చేస్తున్న పార్టీ నాయకులు

క్లుప్తంగా

జగనన్న పాలనలో మహిళల అభ్యున్నతి



పెనమలూరు: జగనన్న పాలనలో మహిళల అభ్యున్నతి సాధించారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖమంత్రి జోగి రమేష్ అన్నారు. కానూరు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో మంగళవారం వైఎస్సార్ చేయూత యనమలకుదురు, కానూరు, పోరంకి, తాడిగడప గ్రామాలకు చెందిన 5,336 మందికి రూ.10.50 కోట్లు చెక్కు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ మహిళా సాధికారతకు జగనన్న ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. యనమలకుదురుకు చెందిన 2,927 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేశారు. వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు నక్కా శ్రీనివాసరావు, పి.రాఘవరావు, ఈడే చాముండేశ్వరి, ఏఎంసీ చైర్‌పర్సన్ నినావత్ చిన్ని, జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుమ్మడి విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ దేవభక్తుని సుబ్బారావు, పార్టీ నగర అధ్యక్షుడు అన్నే శ్రావణ్‌కుమార్, షేక్. చిన్నా, లతీఫ్, అమీర్‌ఖాన్ పాల్గొన్నారు.

నేడు పెనమలూరులో వైఎస్సార్ సీపీ కార్యాలయం ప్రారంభం

పెనమలూరు: వైఎస్సార్ సీపీ పెనమలూరు నియోజకవర్గ కార్యాలయాన్ని బుధవారం ప్రారంభించనున్నారు. గంగూరు సెంటర్‌లో బందరు రోడ్డు పక్కన వైఎస్సార్ సీపీ నూతన కార్యాలయాన్ని ఇటీవల నిర్మించారు. ఉదయం 9 గంటలకు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ పెనమలూరు నియోజకవర్గ కన్వీనర్ జోగి రమేష్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని మంత్రి కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది.

ఆన్‌లైన్‌లో వ్యాపారం పేరుతో నగదు స్వాహా

పెనమలూరు: ఆన్‌లైన్ మోసంతో నగదు స్వాహా అయిన ఘటనపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం పెదపులిపాక సాయినగర్‌కాలనీకి చెందిన నస్రీన్‌సుల్తానా కుటుంబ సభ్యులతో నివాసం ఉంటోంది. ఆమెకు కొద్ది రోజుల క్రితం గూగుల్‌లో ఒక వెబ్‌సైట్ లింక్ వచ్చింది. ఆమె లింక్ క్లిక్ చేయగా ఆన్‌లైన్ వ్యాపారం చేస్తే లాభాలు ఇస్తామని గుర్తు తెలియని వ్యక్తులు తెలిపారు. వారి మాటలు నమ్మి బాధితురాలు తన వివరాలు తెలిపి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించింది. ఆమె రావాల్సిన సొమ్ము ఆమెకు రాకపోగా ఆమె బ్యాంకు ఖాతా నుంచి దశల వారీగా రూ.82,119 మాయమైంది. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలతో వైద్యసేవలు

పెనమలూరు: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాల్లో మెరుగైన వైద్యసేవలు పొందవచ్చని డాక్టర్ రాజా తెలిపారు. తాడిగడపలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ రాజా మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాల్లో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. వైద్యురాలు సాయిలలిత, సూపర్‌వైజర్ పురుషోత్తమరాజు, సీహెచ్‌ఓ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నున్న(విజయవాడరూరల్): నున్న సచివాలయం పరిధి వైఎస్సార్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో మంగళవారం వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. నున్న ఆరోగ్య కేంద్రం డాక్టర్ విజయ మాట్లాడుతూ.. 70 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం ఫ్యామిలీ ఫిజిషిన్ కాన్సెప్ట్‌లో వైద్య పరీక్షలు నిర్వహించి సేవలందించారు.

ఇఫ్కో ఆర్‌జీబీ సభ్యుడిగా ప్రభుకాంత్



హనుమాన్‌జంక్షన్‌రూరల్: ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్(ఇఫ్కో) ఆర్‌జీబీ సభ్యుడిగా బాపులపాడు మండలం తిప్పనగుంట పీఏసీఎస్ చైర్మన్ మూల్పూరు ప్రభుకాంత్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇఫ్కో ఎలక్షన్ అధికారి జి.నందకిషోర్ రెడ్డి సమక్షంలో నిర్వహించిన ఎన్నికల్లో ప్రభుకాంత్ కృష్ణాజిల్లా తరుపున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. ఎమ్మెల్యే వంశీ, పీఏసీఎస్ చైర్మన్లకు కృతజ్ఞతలు తెలిపారు.

రేగురాజ్ సేవలు చిరస్మరణీయం

గన్నవరం: ఎన్టీటీఎఫ్ టెక్నికల్ ట్రైనింగ్ కళాశాల ద్వారా వేలాది మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన డాక్టర్ ఆర్.రేగురాజ్ చిరస్మరణీయులని ప్రిన్సిపాల్ మహీధర్ పేర్కొన్నారు. దావాజిగూడెంలోని ఎన్టీటీఎఫ్ కళాశాలలో మంగళవారం ఈ నెల 7న మరణించిన ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ రేగురాజ్ చిత్రపటానికి నివాళులర్పించారు. మహీధర్ మాట్లాడుతూ...40 ఏళ్ల క్రితం అప్పటి సీఎం ఎన్టీఆర్ చేతుల మీదుగా ఎన్టీటీఎఫ్ ప్రారంభించడంలో రేగురాజ్ కీలకపాత్ర వహించారని తెలిపారు. అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

చర్చి మహోత్సవాలకు ఎమ్మెల్యే వంశీ వితరణ

ఉంగుటూరు: తేలప్రోలులోని యేసు తిరుహృదయ ఆర్సీఎం చర్చి మహోత్సవాలకు ఎమ్మెల్యే వంశీమోహన్ రూ.25 వేలు ఆర్థిక సాయాన్ని స్థానిక నాయకుల చేతుల మీదుగా విచారణ ఫాదర్ గోళ్ల విజయ్‌కుమార్, సంఘస్తులకు మంగళవారం అందజేశారు. మండల జేఏసీఎస్ కన్వీనర్ వింత ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ.. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే చర్చి మహోత్సవాలకు ప్రతి ఏటా ఎమ్మెల్యే ఆర్థిక తోడ్పాటునందిస్తున్నారని చెప్పారు. సర్పంచ్ లాం దిబోర, నాయకులు విశ్వనాథపల్లి రవికుమార్, వీరారెడ్డి, ముత్తారెడ్డి, సురేష్‌రెడ్డి, కుమార్, దాసు, బాబు, సునీల్ పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ

గన్నవరంరూరల్: మండలంలోని గ్రామాల్లో ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను లబ్ధిదారులకు ముమ్మరంగా పంపిణీ చేస్తున్నారు. గ్రామంలోని 102 మంది లబ్ధిదారులకు తెంపల్లి సర్పంచ్ కొలుసు శిరీషా పట్టాలను అందజేశారు. మాదలవారిగూడెం సర్పంచ్ బుద్దాల లక్ష్మీ ప్రసన్న గ్రామంలోని 50 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు.

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

పెనమలూరు: యనమలకుదురులో బాలిక అదృశ్యమైన ఘటనపై పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యనమలకుదురు రామలింగేశ్వరనగర్ పుట్ట రోడ్డుకు చెందిన చోడవరపు నారాయణమ్మ, భర్త దుర్గారావు ఇద్దరు పిల్లలతో నివాసం ఉంటున్నారు. వారి కుమార్తె(16) పదో తరగతి చదువుతుంది. ఈ క్రమంలో ఈ నెల 10వ తేదీ రాత్రి ఎవరితోనో ఫోన్ మాట్లాడుతుంటే తల్లి మందలించింది. అందరూ నిద్రపోయిన తరువాత కుమార్తె ఇంటి నుంచి అదృశ్యమైంది. ఆమె ఆచూకీ తెలియకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేశారు.

పెనమలూరు పూర్వ కార్యదర్శిపై కేసు నమోదుకు ఆదేశం

పెనమలూరు: పెనమలూరు గ్రామ పంచాయతీలో పని చేసి అవినీతి ఆరోపణలపై సస్పెన్షన్‌కు గురైన కార్యదర్శి కె.రాధాకృష్ణపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి నాగేశ్వర్‌నాయక్ ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఎంపీడీఓ కార్యాలయానికి ఉత్తర్వులు అందాయి. పెనమలూరు గ్రామ పంచాయతీలో గతంలో రాధాకృష్ణ కార్యదర్శిగా ఉన్న కాలంలో రూ.92,67,004 నగదు దుర్వినియోగం జరిగినట్లు విచారణలో తేలింది. ఈ ఘటనపై రాధాకృష్ణను అప్పట్లో సస్పెన్షన్ చేశారు. అయితే అప్పటి నుంచి నేటి వరకు చార్జి అప్పగించలేదు. అతనికి షోకాజ్ నోటీసు ఇచ్చినా స్పందించలేదు. దీంతో క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఈఓపీఆర్డీ కోరా శ్రీనివాసరావును డీపీఓ ఆదేశించారు. గతంలో ఇక్కడ బిల్లు కలెక్టర్‌గా పని చేసి నిధులు స్వాహా చేసిన షంషుద్దీన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసినా పోలీసులు అతడిని అరెస్ట్ చేయలేదు. ఇప్పటి వరకు నగదు రికవరీ చేయలేదు.

తాడిగడప మున్సిపాలిటీలో అభివృద్ధి పరుగులు

మంత్రి జోగి రమేష్



యనమలకుదురులో శిలాఫలకాన్ని ఆవిష్కరించిన మంత్రి జోగి రమేష్, నాయకులు

పెనమలూరు: తాడిగడప మున్సిపాలిటీలో అభివృద్ధి పరుగులు తీస్తోందని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి, పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త జోగి రమేష్ అన్నారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో యనమలకుదురు, కానూరు, పోరంకి ప్రాంతాల్లో రూ.3.83 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.. జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి జరగటం లేదని చేస్తున్న అసత్య ప్రచారాన్ని ఖండించారు. జగనన్న పాలనలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా అమలు జరుగుతున్నాయన్నారు. తాడిగడప మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేశామని చెప్పారు. ఉత్తమ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామన్నారు. రానున్న ఎన్నికల్లో తిరిగి జగనన్నను గెలిపిస్తే ప్రజాపాలన కొనసాగుతుందని చెప్పారు. మాజీ సర్పంచ్‌లు దేవభక్తుని సుబ్బారావు, అన్నే వేణుగోపాలకృష్ణమూర్తి మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు, నగర పార్టీ అధ్యక్షుడు అన్నే శ్రావణ్‌కుమార్, చాంద్‌పాషా, సిద్దిఖ్, పఠాన్ అహ్మద్, ఖాదర్, గుమ్మడి విజయ్‌కుమార్, మరీదు శ్రీనివాసరావు, కర్రా ఆదిశేషారావు, ఈడే గోపాలకృష్ణ, కిషోర్, చిన్నా, అమీర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు. పోరంకిలో పలు అభివృద్ధి పనులను జోగి రాజీవ్ ప్రారంభించారు. పోరంకి అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు. కార్యక్రమంలో టిడ్కో డైరెక్టర్ పి.రాఘవరావు, పున్నయ్యచౌదరి, పచ్చిగళ్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలను పటిష్టంగా నిర్వహించాలి



గన్నవరంలో హైస్కూల్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజాబాబు, జేసీ గీతాంజలిశర్మ, ఎస్పీ ఆస్మీ

పెనమలూరు: రానున్న ఎన్నికలు పటిష్టంగా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. గంగూరులోని ధనేకుల ఇంజినీరింగ్ కాలేజీని కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ధనేకుల ఇంజినీరింగ్ కాలేజీ పెనమలూరు నియోజకవర్గానికి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంగా ఉంటుందన్నారు. ఎన్నికలకు వచ్చే ఈవీఎంలను భద్రపరిచి ఎన్నికల ముందు రోజు ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించటానికి సిబ్బందిని నియమించే విధంగా రిసెప్షన్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల అనంతరం వచ్చే ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరచాలన్నారు. ఆ తరువాత కంటైనర్‌లో ఈవీఎంలను మచిలీపట్నం కృష్ణా యూనివర్సిటీకి తరలించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎస్పీ అద్నాన్ నయీం ఆస్మీ, డీఎస్పీ జయసూర్య, ఆర్డీఓ డి.రాజు, తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ కుమార్‌బాబు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

గన్నవరం: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ అద్నాన్ నయీం ఆస్మీ సందర్శించారు. రానున్న ఎన్నికల్లో ఈ పాఠశాలలో ఏర్పాటు చేయనున్న నియోజకవర్గ స్ట్రాంగ్ రూమ్‌లు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కేంద్రంలోని వసతులు, ఏర్పాట్లు గురించి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలిశర్మ కలెక్టర్, ఎస్పీకి వివరించారు. డీఎస్పీ జయపాల్, తహసీల్దార్ పవన్‌కుమార్, సీఐలు నవీన్ నరసింహామూర్తి, ప్రసాద్, ఎంపీడీఓ ఈ.సత్యకుమార్, ఎంఈఓలు కె.రవికుమార్ పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లపై ఆక్రమణల తొలగింపు

హనుమాన్‌జంక్షన్‌రూరల్: పాదచారులకు ఇబ్బంది కలిగేవిధంగా ప్రధాన రహదారుల వెంబడి ఫుట్‌పాత్‌లను వ్యాపారస్తులు ఆక్రమిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హనుమాన్‌జంక్షన్ సీఐ అల్లు నవీన్ నరసింహమూర్తి హెచ్చరించారు. ప్రధాన రహదారుల్లో ఫుట్‌పాత్‌ల ఆక్రమణలపై ఫిర్యాదు నేపథ్యంలో పోలీసులు మంగళవారం చర్యలు చేపట్టారు. సీఐ నవీన్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఎస్ఐలు ఏడీఎల్ జనార్ధన్, పి.ఆర్జమ్మ ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలను తొలగించారు. ఫుట్‌పాత్‌లపై బోర్డులు, వ్యాపార సామగ్రి పెట్టిన దుకాణదారులను ఆయన హెచ్చరించారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తే జరిమానా విధిస్తామని చెప్పారు.

'మానవత'కు విరాళం

హనుమాన్‌జంక్షన్‌రూరల్: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ హనుమాన్‌జంక్షన్ శాఖకు రూ.25 వేలు విరాళాన్ని పల్లపోతు శ్రీనివాసరావు అందజేశారు. ఏలూరురోడ్డులోని మానవత కార్యాలయంలో మంగళవారం నగదును రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావుకు అందించారు. ఆయన తల్లిదండ్రులు పల్లపోతు నాగేశ్వరరావు, నాగేశ్వరమ్మ జ్ఞాపకార్థం విరాళాన్ని అందించారన్నారు. శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కూరెళ్ల సుబ్బాచారి, నారాయణరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

వృద్ధులకు యూనియన్ బ్యాంకు సాయం



పెనమలూరు: విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీస్ ఆధ్వర్యంలో గోసాలలో వృద్ధులకు మంగళవారం సేవా కార్యక్రమాలను చేపట్టారు. పవర్‌హిమ్, పవర్ హర్ కార్యక్రమంలో భాగంగా వాసవ్య మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధుల ఆశ్రమంలో వృద్ధులకు రూ.2 లక్షలు విలువ చేసే హాస్పిటల్ బెడ్స్, రిఫ్రిజిరేటర్, వంట పాత్రలు, పండ్లు పంపిణీ చేశారు. జీఎం రవీంద్రబాబు, డెప్యూటీ జోనల్ హెడ్ శారదామూర్తి, ఆర్ఎం శ్రీధర్, బి.కీర్తి, సర్పంచ్ సంగెపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గీతాంజలి ఆత్మహత్యకు కారకులను కఠినంగా శిక్షించాలి



గన్నవరం: తెనాలికి చెందిన గీతాంజలి ఆత్మహత్యకు కారకులైన టీడీపీ, జనసేన సోషల్ మీడియా మృగాలను కఠినంగా శిక్షించాలని వైఎస్సార్ సీపీ నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గీతాంజలి మృతికి సంతాపం తెలియజేస్తూ పార్టీ శ్రేణులు మౌనం పాటించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఇంటి స్థలం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసిన గీతాంజలిని సోషల్ మీడియా వేదికలపై టీడీపీ, జనసేన మూకలు వెంటాడి వేధించడం దారుణమని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య చెప్పారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని జెడ్పీటీసీ సభ్యురాలు ఎలిజబెత్‌రాణి ప్రభుత్వాన్ని కోరారు.

చలివేంద్రం ప్రారంభం

గన్నవరంరూరల్: మండలంలోని ముస్తాబాదలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక సోషల్ మీడియా ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, చలివేంద్రం ప్రారంభించారు. నాయకులు మేచినేని బాబు, ఉప సర్పంచ్ జి.రమేష్‌బాబు, కైలే ఆదిలక్ష్మి, మధుబాబు, రాజేష్, సోషల్ మీడియా కో-కన్వీనర్ బండారుపల్లి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నున్న(విజయవాడరూరల్): రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి అన్నారు. మంగళవారం నున్న రైతుభరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఏడీఏ బి.వెంకటేశ్వరావు, ఏఓ బి.రంగనాథ్‌బాబు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రకటన

[illegible]

ఇట్లు: కొల్లా ఉమామహేశ్వరరావు, అడ్వకేట్, డోర్ నెం. 78-8-8, శివాలయం సెంటర్, భవానీపురం, విజయవాడ, సెల్ నెం. 8801021144

అభయాంజనేయ సన్నిధిలో అన్నదానం

హనుమాన్‌జంక్షన్‌రూరల్: స్థానిక ప్రసిద్ధ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం విశేష పూజలు, అన్నదానం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో 200 మంది భక్తులకు దాత రామాయణం రాఘవరాజు, మనీషా దంపతులు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ ఈఓ కూచిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి కెనరా బ్యాంక్ తోడ్పాటు



గన్నవరం: స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కెనరా బ్యాంక్ సౌజన్యంతో నిర్మించిన సైకిల్ స్టాండ్‌ను మంగళవారం ప్రారంభించారు. పాఠశాల పూర్వ విద్యార్థి, కెనరా బ్యాంక్ డీజీఎం పొట్లూరి సుమలత స్టాండ్‌ను ప్రారంభోత్సవం చేశారు. బ్యాంక్ ద్వారా 10 టేబుల్స్, 10 చైర్స్‌ను ఆమె పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ.. కెనరా బ్యాంక్ సీఎస్ఆర్ ఫండ్‌తో వసతులు సమకూర్చామన్నారు. హెచ్ఎం డి.ఝాన్సీరాణి, రెడ్‌క్రాస్ అధ్యక్షురాలు మాధవీలత, రిటైర్డ్ టీచర్ డి.సాంబశివరావు పాల్గొన్నారు.